ఎలక్షన్ వార్ 2023

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
8 పేజీలు | గురువారం | నవంబర్ 30,2023 | www.navatelangana.com

ఎన్నికలకు సర్వసిద్ధం



- బద్రత చర్యలు పటిష్టం
- పోలింగ్ శాతం పెంచేందుకు అధికారుల చర్యలు
- ఉదయం 7 నుంచి సాయంకాలం ఐదు వరకు పోలింగ్
- ఆతర్వాత పోలింగ్ స్టేషన్‌కు ఐదు లోపు వస్తే అనుమతి
- ప్రతి ఒకరు బాద్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : జిల్లా కలెక్టర్లు



నియోజకవర్గం	-	ఓటర్లు
1.మహబూబ్‌నగర్	-	2,52,355
2. వనపర్తి	-	2,71,151
3 . జడ్చర్ల	-	2,20,244
4. నాగర్‌కర్నూల్	-	2,32,780
5. దేవరకద్ర	-	2,35,154
6. కొల్లాపూర్	-	2,34,167
7. అచ్చంపేట	-	2,42,129
8. కల్వకుర్తి	-	2,41,762
9. మక్తల్	-	2,42,254
10. గద్వాల	-	2,56,605
11. అలంపూర్	-	2,36,076
12.నారాయణపేట	-	2,31,896
మొత్తం	-	31,35,060

ఓటింగుకు సమయం ఆసన్నం అయ్యింది. నేడు ఏడు గంటల నుంచి ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా బద్రతా చర్యలను పటిష్టం చేశారు. పోలింగ్ శాతాన్ని పెంచడానికి ఓటర్లను చైతన్యవంతమైన చర్యలను అధికారులు తీసుకున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంకాలం ఐదు గంటల వరకే ఓటు వేసే అవకాశముంది. అయితే అప్పటికే పోలింగ్ స్టేషన్‌కు వస్తే...సమయం మించినా అందరికీ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశమిచ్చారు.ప్రతిఒకరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్లు, ఎన్నికల అధికారులు పిలుపునిచ్చారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మిగతా వివరాలు 4 పేజీల్లో...

296 పోలింగ్ కేంద్రాలు, 28 రూట్లు

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వనపర్తి నియోజకవర్గంలో జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఎన్నికల ఏర్పాట్ల పై చిట్యాల మార్కెట్ గోదాములో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాల్లో రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించే విధంగా పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 296 పోలింగ్ స్టేషన్ లకు 28 రూట్ లు 14 కౌంటర్ లు ఏర్పాటు చేసి ఈ రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిబంధనల ప్రకారం అన్ని మెటీరియల్, ఈవియం లు తీసుకొని భద్రతా దళాల కట్టుదిట్టమైన భద్రతా మధ్య రూట్‌ల వారీగా పంపించడం జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిరహించాలని ఆదేశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ రేపటి ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకొని ఉదయాన్నే 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించి అన్ని క్లియర్ చేసిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభించి పారదర్శకంగా ముగించాలని సూచించారు. రేపటి ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటహక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా నచ్చిన వ్యక్తికే ధైర్యంగా ఓటు వేయాలని మీడియా ముఖంగా జిల్లా ప్రజలను కోరారు.

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించండి : కలెక్టర్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వచ్చే అన్ని ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్ ఆదేశించారు. బుధవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, 1950 కాల్ సెంటర్, జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ , సోషల్ మీడియా కంట్రోల్ రూమ్ ల సిబ్బంది, అధికారులతో సమీక్షించారు. 30వ తేదీ నిర్వహించనున్న ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఏదైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే కంట్రోల్ రూమ్ కి తెలియజేయాలని, అలాగే 1950 నెంబర్ కు వచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకుని తక్షణమే పరిష్కరించేలా చూడాలని చెప్పారు. ఇందుకుగాను రెండు అవుట్ గోయింగ్ కాల్స్ తో పాటు ,రెండు ఇన్ కమింగ్ కాల్స్ ఫెసిలిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలోని కంట్రోల్ రూమ్, సి విజిల్, 1950 ,సోషల్ మీడియా, మీడియా మానిటరింగ్ అన్ని కంట్రోల్ రూములు పూర్తి అప్రమత్తంగా ఉండి చురుకుగా పనిచేయాలని ఆదేశించారు. 1950, సి- విజిల్, జిల్లా కమ్యూనికేషన్ ప్లాన్ ,సోషల్ మీడియా, మీడియా సర్టిఫికేషన్ నోడల్ అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఈ సమావేశానికి హాజరయ్యారు

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
మహబూబ్‌నగర్
గురువారం | నవంబర్ 30,2023 | www.navatelangana.com

ఓటు హక్కును వినియోగించుకోవాలి



వీపనగండ్ల : ఓటర్లు విధిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని మండల ఎంపీడీవో సూచించారు. వీపనగండ్ల మండలంలో 14 గ్రామపంచాయతీలకు రాను 165 బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, 11 56 3 మంది పురుషులు 11190 మంది స్త్రీలు మొత్తం 22 75 3 ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్‌కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతి, ఎన్నికల పోలింగ్ స్టేషన్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా , బందోబస్తుకు వచ్చిన కేంద్ర బలగాల సిబ్బందికి గదులు, భోజన వసతులు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. గురువారం ఉదయం7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో ఉన్న వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు

రైతులకు కల్లాలే మరచిన ప్రభుత్వం

- ఎన్నికల నియమావళ ఉల్లంఘన
- నాడు ఎన్నికల కమిషన్ శేషన్ నిషేధించిన జెండాలు



నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం రైతులకు ఆయా గ్రామాలలో రైతులు పండించిన వారి మొక్కజొన్న పంటలను ఆరబెట్టుకోవడానికి కల్లాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం జరిగింది. కానీ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో రైతులు కల్లాలను ఏర్పాటు చేసుకోలేకపోయారు. ఖరీఫ్ సీజన్లో సీజన్లో వర్షాలు వస్తే తడిసి ముద్దయిన పంటలు ఎన్నో ఉన్నాయి. రైతులు కల్లాలు లేకపోవడంతో రహదారి పైన బీటీ రోడ్డులో మక్కలు, వడ్లు ఆరబెట్టుకొని షాద్‌నగర్, జడ్చర్ల పట్టణాలకు తరలించి అమ్ముకుంటున్నారు. మరి కొంతమంది రైతులు ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాల వద్ద పడాలు. కవర్లు వడ్లు మొక్కజొన్నలు ఆరబెట్టి విక్రయిస్తున్నారు. తుఫాను కారణంగా ఎంతో మంది రైతులు తాము పండించిన పంటలు తడిసి ముద్దయిన సంఘటనలు లేకపోలేదు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కుచ్చర్కల్ గ్రామానికి చెందిన బాంద్ర గణేష్(32) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ యాదగిరి, నర్సింహులు, కర్ణాకర్ గౌడ్, బాలయ్య, చిన్నయ్య, కుమార్, సురేష్, రవి, అనుదిప్, శివ, బిమయ్య, నరేందర్, చెక్కల రవి, రాఘవేందర్, రజినీకాంత్, రాజేష్ గౌడ్, రవీందర్, యువసేన సభ్యులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


సర్వం సిద్ధం

నవతెలంగాణ - హన్వాడ

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు గురువారం జరుగుతున్న నేపథ్యంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలో 35 గ్రామ పంచాయతీలు ఉండగా చిన్నదర్పల్లి రెవెన్యూ వార్డులు కలిపి 48 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు.మండలంలో ఓటర్లు 41 వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు ఓటర్లు ఉండగా పురుషులు 21 వేల 67 మహిళలు 20 767 ఓటర్లు ఉన్నారు. ఆయా గ్రామాల్లో పోలింగ్ అధికారులు వారి కేటాయించిన గ్రామాలకు సామాగ్రితో తరలివెళ్లారు.

పట్నం నుంచి పల్లెటూరికి ..

బాలానగర్ : గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో బతుకుదెరువు కోసం పట్నం వెళ్లిన పల్లె జనం గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి బస్సులలో, డీసీఎంలలో, ప్రైవేటు వాహనాల్లో తమతమ గ్రామాలకు వెళుతున్నారు. ఎన్నికల కోసం టి ఎస్ ఆర్టీసీ బస్సులను కేటాయించడంతో హైదరాబాద్ మహాత్మా గాంధీ బస్ డిపోలో జనం రద్దీగా ఉండటంతో హైదరాబాద్ సిటీ బస్సులో సిటీ బస్సులను మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట . గద్వాల. వనపర్తి. కల్వకుర్తి పలు ప్రాంతాలకు అదనంగా బస్సులను కేటాయించారు. బుధవారం జాతీయ రహదారిపై బస్సులు ప్రయాణికులతో కిటకిటలాడింది. కొంతమంది అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు తమ తమ కుటుంబాలకు చెప్పి ఓటు హక్కును వినియోగించుకోవడానికి రప్పించుకుంటున్నట్లు తెలిసింది.



పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంతో పాటు వివిధ గ్రామాలకు బుధవారం సాయంత్రం పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. మండలంలో 35 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఒక పోలింగ్ కేంద్రానికి 1000 మంది చొప్పున ఎన్నికల సంఘం కేటాయించింది. నేడు ఓటర్లు వివిధ కేంద్రాలలో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

మున్సిపల్ పరిధిలో 12 కేంద్రాలు

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ మున్సిపాలిటీ పరిధిలో పట్టణం మరియు సమీప ఖానాపురం గ్రామం తో కలిపి 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రాలలో మౌలిక వసతులు వెలుతురు , విద్యుత్తు,త్రాగునీరు అలాగే కేంద్రాలలో మున్సిపల్ సిబ్బందిని ,బిఎల్ఓ లను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. భవన సదుపాయాలు ఉన్న దగ్గర రెండు కేంద్రాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణంలోనీ హరిజనవాడలో పాత పాఠశాలను తొలగించి కొత్తగా నిర్మిస్తున్నారు. అట్టి పోలింగ్ కేంద్రం దగ్గర తాత్కాలిక ఏర్పాటు చేస్తున్నారు.



మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మృతి

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండారు ప్రతాప్ రెడ్డి గత రాత్రి ఒంటిగంట సమయంలో గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి గుర్తు చేసుకుంటూ ప్రతాప్ రెడ్డి వనపర్తి పట్టణ కేంద్రంలోనే కాదు గతంలో వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు చాలా గొప్పవి అని, మంచి ఆత్మీయులని కోల్పోయానని అలాగే వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



13 కేంద్రాలు సమస్యాత్మకం : ఎస్ఐ



నవ తెలంగాణ- ఆత్మకురు

ఆత్మకూరు మండల పరిధిలో మొత్తం 35 కేంద్రాలు ఉన్నాయని వాటిలో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆత్మకూరు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు .అదేవిధంగా మండలంలో 13 కేంద్రాల సమస్యత్మక కేంద్రాలు ఉన్నట్లు గుర్తించినట్లు వాటిలో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వాటిపై బందోబస్తు కూడా పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. నిరంతరం మొబైల్ టీం కూడా పర్యవేక్షిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత



ఉండవల్లి : మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత రోగులను వేధిస్తుంది. ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చే రోగులకు మందులు ఇవ్వడానికి సబ్‌సెంటర్‌లో కరువయ్యాయి. దీంతో అందులో పనిచేస్తున్న సిబ్బంది మందులు రావడంలేదని రోగులను వెను తిరిగి పంపిస్తున్నట్లు పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు దాదాపు 50 మంది రోగులు వచ్చినప్పటికీ మందులు అందించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మందులు పంపిణీ చేయాలని రోగులు, మండల ప్రజలు కోరుతున్నారు. స్థానికుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. జ్వరం, దగ్గు, జలుబు వచ్చిన రోగులకు సైతం ఆరోగ్యం కేంద్రంలో మందులు రావడం లేదని చెప్పడం విడ్డూరంగా ఉన్నదని రోగులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆరోగ్య ఉప కేంద్రంలో మందులు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని స్థానికులు, రోగులు కోరుతున్నారు.



విధులు నిర్వహించేందుకు ..

గ్రామాలకు తరలిన 'పోలింగ్' సిబ్బంది



జోగులాంబ గద్వాల : అసెంబ్లీ ఎన్నికలు గురువారం నిర్వహిస్తున్నందున బుధవారం గద్వాల నియోజకవర్గంలో విధుల నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాల నుంచి గద్వాల నియోజకవర్గం లోని గద్వాల పట్టణంతో పాటు గద్వాల, ధరూర్, మల్దకల్, గట్టు, కేటి దొడ్డి మండలాలలోని వివిధ గ్రామాలకు పోలింగ్ అధికారులు, సిబ్బంది తరలి వెళ్లారు. పోలింగ్ అధికారులు వివిధ మండలాల్లోని గ్రామాలకు పోలింగ్ బాక్స్ లను తీసుకుని వెళ్తుండగా మున్సిపల్ సిబ్బంది వాళ్లకు పోలింగ్ బాక్స్ లను తీసుకెళ్లి బస్సుల్లో అప్పజెప్పారు. పోలింగ్ అధికారులు మహిళా డిగ్రీ కళాశాల తరలి వెళ్లేంతవరకు కలెక్టర్ , సిబ్బంది పర్యవేక్షించిన దృశ్యాలు.











రాత్రి సమయాల్లో ఇసుక రవాణా..

- పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి గండి..



ఉండవల్లి : తుంగభద్ర నది తీరాన ఉన్న గ్రామాల్లోని ఇసుక దళారులు ముందుగా మాట్లాడుకొని అవసరం ఉన్నచోట అర్ధరాత్రి వేళలో ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. వారం రోజుల నుంచి రాత్రి వేళల్లో నది తీర ప్రాంతాల నుంచి బండ్లు, ట్రాక్టర్లతో ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. ఇంత జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శలు లేకపోలేదు. ఎటువంటి అనుమతి లేకుండా ఎస్టేట్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్లకు బంకులకు తదితర అవ సరాల నిమిత్తం ఇసుక వ్యాపారంగా మారింది. ఇసుకకు భారీగా డిమాండ్ ఉండటంతో రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. ట్రాక్టర్ ట్రిప్పు పదివేల వరకు వసూలు చేసే పరిస్థితి నెలకొంది. నది తీరా ప్రాంతాల్లోని ట్రాక్టర్ యజమానులు రాత్రి వేళలో తరలించడంతో అధికారులకు మామూలు ఇచ్చుకుంటే సరి లేదంటే ఇబ్బందులు గురి చేసే పరిస్థితులు ఉన్నందువలన పోలీసు రెవెన్యూ శాఖ అధికారులకు నెల నెల మామూలు ఇచ్చుకోవాల్సిందే. అదనపు ఆదాయం రావడంతో అధికారులు పట్టించుకోవడంలేదని విమ ర్శలు లేకపోలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు క ర్నూల్ నుంచి కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా ఇసుకను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం గండి కొట్టిస్తూ. అక్రమదారులకు అధికారులకు జేబుల్లోకి వెళుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రాత్రి వేళలో ఇసుకను తరలించకుండా అడ్డు కట్ట వేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

నూతన భవనాలు..

రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వెంచర్లు ఏర్పాటు చేసి నూతన భవనాల నిర్మాణాలు చేపడుతున్నారు. ఇసుక చాలా అవసరం ఉన్న దొంగ చాటున తరలించుకొని. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వ్యాపారస్తులు మూడు పూల ఆరు కాయలుగా అభివృద్ధి చెందే దశలో ఉన్నారు. అల్లంపూర్ చౌరస్తా లోను రి యల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా నడుస్తుంది నూతన భవనాలు నా కొనసాగుతున్నాయి ఇసుక , మట్టి తర లింపు చోటుచేసుకుంటున్నా. అధి కారులు పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి.

తీరని నష్టం..

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలి స్తున్న పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఇసుక ఎర్ర మట్టి తరలింపు జోరుగా సాగుతున్న అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంతో దళారుల ఇసుక వ్యాపారం ఇష్టానుసారంగా సాగిస్తుండటం కొసమెరుపు.

కలెక్టర్ స్పందించాలి..

అలంపూర్ నియోజకవర్గంలోని నది తీర గ్రామాల నుంచి అర్ధరాత్రి వేళలో ఇసుక, ఎర్రమట్టి తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు పేర్కొం టున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి పడ కుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరు తున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



గట్టు : మండలంలోని చాగదోన గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కుమారస్వామి ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఐదేళ్లుగా అభివృద్ధి శూన్యం

- ఎటు తేలని ఎమ్మెల్యే హామీ
- గ్రామస్తులు విచారం





2019 వరకు ఉమ్మడి గ్రామ పంచాయతీగా ఉన్న పోలిశెట్టిపల్లి.. నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుతో నేడు ఒంటరయిపోయింది. రాంనగర్ కాలనీ, సీతారాంపూర్ 2 గ్రామ పంచాయతీల ఏర్పాటుకు కారణమైన పోలిశెట్టిపల్లి నేడు గ్రామపంచాయతీ స్థానాన్ని కోల్పోయింది. రాజకీయంగా ఒక వెలుగు వెలిగి విస్తీర్ణంలో విశాలమైనది అని పేరు ఉన్న పోలిశెట్టి పల్లి గ్రామ పంచాయితీ నేడు, అన్ని రకాలుగా తన ఉనికి లేకుండా పోయిందని, గ్రామ అభివృద్ధికి సైతం నోచుకోకుండా ఉన్నదని.. గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.'' బిడ్డలకు రెక్కలొచ్చి.. పక్షి లాగా ఎగిరిపోతే, చెదిరిన గూడులోన.. బెదిరిన గుండె తోటి, చూపులేని కళ్ళతోటి.. లేవ లేని కాళ్లతోటి, సప్పబడ్డ సొప్పలాగా.. సివరికిట్ట మిగిలిపోతి..''అంటూ పాడిన పాట మా ఊరుకు అక్షరాల.. ఈ చరణాలు పనికి వస్తాయి అంటున్నారు గ్రామస్తులు. పొలిటికల్.. రాజకీయాలంటూ ఎప్పుడు పోటాపోటీగా సందడిగా ఉండే పోలిశెట్టిపల్లిలో నేడు ఏ రాజకీయాలు లేక ప్రజలు దూరంగా ఉంటుండగా పోలిశెట్టిపల్లిలో పొలిటికల్ నిల్ అయిందని వా పోతున్నారు. పంచాయతీగా ఏర్పడాలని గ్రామస్తులు అభిప్రాయపడుతున్న వైనం' నవతెలంగాణ కథనంలో..

నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని పోలిశెట్టిపల్లి గ్రామ పంచాయితీ గత ఐదేళ్లుగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఎంపీటీసీ వార్డు మెంబర్లు అనే ప్రజా ప్రతినిధులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నా మని గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామం అచ్చంపేటకు సమీపాన ఉండడంతో గ్రామ పంచాయితీని తీసేసి మున్సిపాలిటీలో కలిపేందుకు అప్పట్లో ప్రభుత్వ ఉత్తర్వులు అందాయని తెలిపారు. మా గ్రామం గ్రామపంచాయతీ గానే ఉండాలని నగర పంచాయతీలో విలీనం చేయరాదని గ్రామస్తులు అందరం పెద్ద ఎత్తున నిరసన తెలపడం జరిగిందని తెలిపారు. అప్పట్లో అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్వరమాతో పురపాలక సంఘంలో విలీనం నిలిపివేసినప్పటికీ గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదని తెలిపారు. అటు మున్సిపాలిటీలో గ్రామం విలీనం కాక మరియు ఇటు గ్రామ పంచా యతీగా ఎన్నికలు జరగక ఎటు పాలు పోలేని గ్రామంగా పోలిశెట్టిపల్లి అయిందని వాపోతున్నారు. గతంలో ఉమ్మడి గ్రామ పంచాయితీగా ఉన్న సమయంలో ఆమ్లెట్ గ్రామాలుగా గోపాల్ నగర్ తాండ పోల్సేట్టిపల్లి తాండ ప్రస్తుతం రాంనగర్ సీతారాంపూర్ తోడేళ్ల గడ్డ తెల్జీరి గుడిసెలు గొల్ల గుడిసెలు గ్రామాలు ఉండేవి గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో ప్రచారానికి వస్తున్న వారందరికీ గ్రామస్తులు పట్టుబట్టి చెబుతున్నామని.. మా గ్రామ పంచాయతీని గతంలో మాదిరిగా గ్రామపంచాయతీగా గుర్తిస్తూ ప్రభుత్వం నుండి జీవో జారీ చేయించాలని అలాంటి వారికే తాము ఓటు వేస్తామని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. 2019 సంవత్సరంలోనే మా గ్రామ పంచాయతీని మునిసిపాలిటీలో విలీనం చేయరాదంటూ ఆందోళన చేశామని తాత్కాలిక ఉపశమనంగా విలీనం చేస్తే లేమని ప్రభుత్వం చెప్పినప్పటికీ నేటికీ గ్రామపంచాయతీగా గుర్తించి ఎన్నికలు నిర్వహించలేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామస్తుల ఓట్లు కావాలంటే మా గ్రామాన్ని గ్రామపంచాయతీ గ గుర్తిస్తామని హామీ ఇచ్చిన వారికే ఓట్లు వేస్తామని తేల్చి చెప్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలవారు గ్రామపంచాయతీగా గుర్తిస్తామని ప్రచారానికి వచ్చిన సమయంలో హామీలు ఇస్తున్నారని అయినప్పటికీ గతంలో బి ఆర్ ఎస్ వారు హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని తెలిపారు. గత ఐదేళ్లుగా పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో అభివృద్ధి పనులు గాని ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు గాని జరుగుతున్నాయని తెలిపారు. పోలిశెట్టిపల్లి గ్రామ పంచాయతీ కొనసాగేలా అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హామీ ఇచ్చినప్పటికీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని గ్రామపంచాయతీ హామీ నెరవేరలేదని గ్రామస్తులు తెలిపారు.



ఓటు వజ్రాయుధం





ఉదయం ఏడు గంటల నుంచి సాయంకాలం ఐదు గంటల వరకే ఓటు వేసే అవకాశముంది. అయితే అప్పటికే పోలింగ్ స్టేషన్‌కు వస్తే...సమయం మించినా అందరికీ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశమిచ్చారు.ప్రతిఒకరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.

నవతెలంగాణ- విలేకర్లు





గద్వాలలో..





వనపర్తిలో..



ఎన్నికలకు సర్వసిద్ధం

- బద్రత చర్యలు పటిష్టం
- పోలింగ్ శాతం పెంచేందుకు అధికారుల చర్యలు
- ఉదయం 7 నుంచి సాయంకాలం ఐదు వరకు పోలింగ్
- ఆతర్వాత పోలింగ్ స్టేషన్‌కు ఐదు లోపు వస్తే అనుమతి
- ప్రతి ఒకరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : జిల్లా కలెక్టర్లు



నియోజకవర్గం	-	ఓటర్లు
1.మహబూబ్‌నగర్	-	2,52,355
2. వనపర్తి	-	2,71,151
3 . జడ్చర్ల	-	2,20,244
4. నాగర్‌కర్నూల్	-	2,32,780
5. దేవరకద్ర	-	2,35,154
6. కొల్లాపూర్	-	2,34,167
7. అచ్చంపేట	-	2,42,129
8. కల్వకుర్తి	-	2,41,762
9. మక్తల్	-	2,42,254
10. గద్వాల	-	2,56,605
11. అలంపూర్	-	2,36,076
12.నారాయణపేట	-	2,31,896
మొత్తం	-	31,35,060

ఓటింగుకు సమయం ఆసన్నం అయ్యింది. నేడు ఏడు గంటల నుంచి ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా బద్రతా చర్యలను పటిష్టం చేశారు. పోలింగ్ శాతాన్ని పెంచడానికి ఓటర్లను చైతన్యవంతమైన చర్యలను అధికారులు తీసుకున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంకాలం ఐదు గంటల వరకే ఓటు వేసే అవకాశముంది. అయితే అప్పటికే పోలింగ్ స్టేషన్‌కు వస్తే...సమయం మించినా అందరికీ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశమిచ్చారు.ప్రతిఒకరూ ఓటు హక్కును వినయోగించుకోవాలని కలెక్టర్లు, ఎన్నికల అధికారులు పిలుపునిచ్చారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వనపర్తి జిల్లాలో మొత్తం 196 పోలింగ్ కేంద్రాలున్నాయి. ఇక్కడ 20 శాతం అదనపు సిబ్బందిని కలుపుకొని 356 మంది అధికారులను నియమించారు. ఈ జిల్లాలో మొత్తం ఓటర్లు 2,71,151 మంది కాగా అందులో పురుషులు 1,35,654 మంది మహిళలు 1,35,491 మంది ఉన్నారు. నాగర్‌కర్నూల్‌లో మొత్తం మూడు నియోజకవర్గాలు ఉన్నాయి.కల్వకుర్తిని రంగారెడ్డి జోన్‌లో చేర్చారు. నాగర్‌కర్నూల్‌లో 168 పోలింగ్ కేంద్రాలున్నాయి. అచ్చంపేటలో 145, కొల్లాపూర్‌లో 136 పోలింగ్ కేంద్రాలున్నాయి. ఇక్కడ 802 పోలింగ్ కేంద్రాలున్నాయి. 640 పోలింగ్ సిబ్బంది, 20 శాతం కలుపుకొని, 135 మైక్రో అబ్జర్వర్లు, 802 మంది పీఓలు, 802 మంది ఎపీఓలు, 1604 మంది ఓపిఓలను కెటాయించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 15, జడ్చర్లలో 15, దేవరకద్రలో 12 మంది అబ్జర్వర్లను కెటాయించారు. 835 పోలింగ్ కేంద్రాలు, 3 ఆగ్జలరీ కేంద్రాలున్నాయి. ఇక్కడ మొత్తం 3,53,698 మంది పురుష ఓటర్లు 3,53,983, మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 16 మంది జిల్లా స్థాయి, 93 మంది సెక్టోరల్ రూట్ అధికారులను కెటాయించారు.11 ఎఫ్ఎస్‌టి, 13 ఎస్ఎస్‌టి బృందాలను ఇక్కడ ఏర్పాటు చేశారు.నారాయణపేట నియోజకవర్గంలో 270 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.149 ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేశారు. 2,31,896 మంది ఓటర్లు ఉన్నారు.ఇందులో పురుషులు 1,12,964 మంది కాగా 1,16,930 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.గద్వాల నియోజకవర్గ పరిధిలో పోలింగ్ సజావుగా సాగడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. 303 స్టేషన్లకు గాను 303 టీంలు ఏర్పాటు చేశారు. ఒక్కో టీంలో ఒకరు పీఓ, ఎపీఓ, ఓపిఓలు ఇద్దరు ఉంటారు. 236 సిబ్బంది ఉంటారు. గద్వాల నియోజకవర్గంలో 67 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించారు.71 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. అలంపూర్ నియోజకవర్గంలో 290 పోలింగ్ స్టేషన్లు,290 టీంలను ఏర్పాటు చేశారు. 226మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు.



ప్రతి ఒకరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

నేడు ఉదయం ఏడు గంటలకు మొదలయ్యే పోలింగ్ సమయంలో ఓటర్లు హక్కులతో బాధ్యతలను సైతం పరిగణలోకి తీసుకోవాల్సింది. ఓటింగ్ సమయంలో ఓటరు స్లిప్‌తో పాటు ఆధార్, బ్యాంకు, విద్యా, ఉపాధి జాబ్ కార్డు వంటి వాటిలో ఏదో ఒకటి చూయించాల్సింది. సెల్‌ఫోన్ స్టేషన్‌కు తీసుకెల్లరాదు. ఏవైనా సమస్యలు ఉంటే 1950 లేక సివిజల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చు. పోలింగ్ స్టేషన్‌లో ఓటర్లు అధికారులకు సహకరించి ఎన్నికలకు సజావుగా సాగేలా చూడాలి.

ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించండి..

- 144 సెక్షన్ అమలులో ఉంది..
- ఐదుగురికి మించి గుమిగూడ కూడదు.
- ఎస్సై లెనిన్



నవతెలంగాణ - ఊరుకొండ

ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఉర్కొండ ఎస్సై లెనిన్ అన్నారు. మంగళవారం ఊరుకొండ మండల కేంద్రంలోని పురవీధుల గుండా ఎస్సై లెనిన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బలగాలతో కలిసి పోలీస్ కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఈ రోజు సాయంత్రం నుంచి డిసెంబరు 1న ఉదయం 6గంటల వరకు పలు నిషేధాజ్ఞలు ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 200 మీటర్ల మేర మంగళవారం సాయంత్రం 5 నుంచి 30వ తేదీ రాత్రి 8గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అయిదుగురు అంతకన్నా ఎక్కువ మంది జనం గుమిగూడ కూడదని, మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం గడువు ముగిసిందన్నారు. ఎటువంటి ర్యాలీలు, సభలు, ఫోన్ల ద్వారా సోషల్ మీడియాలలో ప్రచారాలు చేయకూడదని ఆయన తెలిపారు. పార్టీ జెండాలు, ప్లకార్డులు, కర్రలు పట్టుకొని రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని, ప్రజలు నిర్వహించుకునే వేడుకల్లో మైకులు, సంగీత కార్యక్రమాలపైనా నిషేధం ఉంటుందని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై లెనిన్ తెలిపారు. కార్యక్రమంలో ఊరుకొండ పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బలగాలు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది



నవతెలంగాణ - తిమ్మాజిపేట

నేడు పోలింగ్ జరుగుతుండడంతో ఈనెల 29 సాయంత్రం పోలింగ్ సిబ్బంది తమ తమ పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పోలింగ్ సామాగ్రిని తీసుకున్న పోలింగ్ అధికారులు తమకు కేటాయించిన ఆర్టీసీ బస్సులలో తిమ్మాజిపేట మండలంలోని ఆయా గ్రామాలకు చేరుకున్నారు. తిమ్మాజిపేట మండలానికి సెక్టోరియల్ ఆఫీసర్లుగా ఎంపీ ఓ బ్రహ్మచారి కమల్ కుమార్ లను కేటాయించారు. తిమ్మాజిపేట మండలంలో 26 గ్రామ పంచాయతీల గాను 38 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఐదు నుంచి 8 మంది వరకు పోలింగ్ అధికారులను జిల్లా ఎన్నికల అధికారులు కేటాయించారు. ఎన్నికల సిబ్బంది తోపాటు ఎన్నికల సామాగ్రిని తీసుకు వస్తున్న ఆర్టిసి బస్సులు పోలీసులను కేటాయించారు. ఎన్నికల అధికారులకు అన్ని ఏర్పాట్లను స్థానిక పంచాయతీ కార్యదర్శులు పరిశీలిస్తున్నారు.

గతి తప్పిన గ్రంధాలయం

- పోస్టుల ఖాళీలే కారణమా..?
- అధికారుల పర్యవేక్షణ కరవు
- కనుమరుగవుతున్న గ్రంథాలయాలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



మండల కేంద్రము గ్రంథాలయంలో కనిపించని పుస్తకాలు, విద్యుత్, తాగునీరు సౌకర్యం శూన్యం, లైబ్రరీకి అధికారుల కొరత, మూడు మండలాలకు ఓకే మహిళా అధికారి దిక్కు, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయని బారాస పాలన, విద్యా వ్యవస్థ కన్నా - వైన్సులపై ఎక్కువ దృష్టి, అవస్థలు పడుతున్న ప్రభుత్వ అధికారులు, సమయపాలన పాటించని అధికారులు, గ్రంథాలయాల దృష్టితి ధయనీయం, పట్టించుకోని పాలకులు, అధికారులు రోజురోజుకు కనుమరుగవుతున్న గ్రంథాలయాలు, చిన్న లకు పెద్దలకు కనిపించని దూరంలో లైబ్రరీలో పుస్తకలు, నాలుగు దినపత్రికలతోనే గ్రంథాలయం కొనసాగింపు, జిల్లా గ్రంథాలయ శాఖ అధికారుల పర్యవేక్షణ కరవు, దయనీయంగా ఉన్న ఉప్పునుంతల మండలం గ్రంథాలయం పై నవతెలంగాణ ప్రత్యేక కథనం



నవతెలంగాణ- ఉప్పునుంతల

ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ఉప్పునుంతల మండల కేంద్రంలో గ్రంథాలయం శాఖ భవనాన్ని నిర్మించి ప్రజలకు అక్షర జ్ఞానాన్ని పెంపొందించుట కొరకు ఉప్పునుంతల ప్రజలకు, 27 గ్రామ పంచాయతీల ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యావం తులకు, చిన్నపిల్లల నుండి పెద్దలదాకా తేడా లేకుండా ఏ వ్యక్తి అయినా గ్రంథాలయంలోకి ప్రవేశించి చదువుకునే వేసాలు బాటు కల్పిస్తూ అందుబాటులోకి తీసుకొచ్చింది. కానీ ఇప్పుడున్న బారాస ప్రభుత్వ పాలనలో గ్రంథాలయాల పరిస్థితి, పుస్తకాలు, సంబంధించిన శాఖ అధికారులు లేక రోజు రోజుకు కనుమార్గవుతున్నట్లు ప్రజలు విద్యార్థి సంఘాలు మేధావులు కవులు రచయితలు రిటైర్మెంట్ ఉద్యోగస్తులు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు పాల్పడకుండా జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, నిరుద్యోగులు పై చదువుల కొరకు ఉద్యోగ అవకాశాలు కొరకు చదువుకునే యువతకు గ్రంథాలయాలలో పుస్తకాలు లేక కాలి కుర్చీలు టేబుల్ ర్యకులతో వెలవెలబోయి దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా గ్రంథాలయాల దుస్థితి పై చొరవ తీసుకొని ప్రభుత్వ అధికారులు, పాలకులు స్పందించి గ్రంథాలయాలను మెరుగుపరిచి పూర్తిగా అందుబాటులోకి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. జిల్లా ప్రభుత్వ అధికారుల యంత్రాంగం సంబంధించిన శాఖ అధికారుల నుంచి చలనం ఇప్పటికైనా ఉంటుందా లేదా అని చర్చించుకుంటున్నారు.

నేను మూడు మండలాలు చూసుకోవాలి

ఉప్పునుంతల గ్రంథాలయనికి ఇన్చార్జిగా ఉన్న వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం వస్తా, నేను వస్తేనే బుక్స్ ఉంటవి నేను రాకపోతే బుక్స్ అందుబాటులో ఉండవు, ఈ ఏడాదిలో గ్రంథాలయానికి బుక్స్ రాలేదు, కరెంటు,వాష్ రూమ్ లేనందున కొంచెం ముందుగానే గ్రంథాలయం మూసేస్తున్నాం

పరమేశ్వరి,ఉప్పునుంతల
మండల గ్రంథాలయ శాఖ ఇంచార్జ్ అధికారి

17 పోస్టులకు నలుగురు మాత్రమే

మొత్తం 17 పోస్టులకు నలుగురు మాత్రమే అధికారులు ఉన్నారు. గ్రంథాలయం రెగ్యులర్ గా తెరిచేలా చర్యలు తీసుకుంటాం, తెరవకపోతే జీతాలు కట్ చేస్తాం,కొన్ని బుక్స్ అయినాఅందుబాటులో ఉండేలా చూస్తాం,

జిల్లా గ్రంథాలయ శాఖ అధికారి, సుబ్బయ్య

కనీస సౌకర్యాలు కల్పించాలి



గ్రంథాలయంలో ప్రతి పుస్తకం అందుబాటులో ఉంచాలి అధికారులు గ్రంథాలయంలో కరెంటు ఫ్యాను తాగునీరు కుర్చీలు టేబులు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాధికారులు చర్య తీసుకోవాలి గ్రంథాలయంలో పుస్తకాలు లేకపోవడం ద్వారా విద్యార్థులు చదువు కోవడానికి ఆసక్తి చూపడం లేదు గ్రంథాలయం ఎప్పుడు ఓపెన్ చేస్తారు ఎప్పుడు క్లోజ్ చేస్తారు ఎవరికి తెలియడం లేదు ఇప్పటికైనా అధికారులు చర్య తీసుకుని సమయపాలన పాటించాలి

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, వర్ధం సైదులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
నాగర్ కర్నూల్
గురువారం | నవంబర్ 30 2023 | www.navatelangana.com

గడ్డివాము దగ్ధం, 20వేల నష్టం

తమను ప్రభుత్వం ఆదుకోవాలి: బాధితుడు

నవ తెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలో రైతు దండు సన్నయ్య అనే వ్యక్తి పశుగ్రాసం కోసం చేలకలు నిలువ ఉంచిన పెట్టిన గడ్డివామును గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం నిప్పు అంటించారు. దీంతో పశుగ్రాసం దగ్ధమైనట్లు రైతు సన్నయ్య తెలిపారు. గడ్డి వాము విలువలు 20000 ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వపరంగా తమ ను ఆదుకోవాలని రైతు సన్నయ కోరారు.



కసి రెడ్డి గెలుపు కోసం.. ప్రత్యేక పూజలు..



వెల్దండ : వెల్దండ మండల కేంద్రం తోపాటు,మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆంజనేయ స్వామి, శివాలయలు , తదితర ఆలయాలలో మంగళవారం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసి రెడ్డి నారాయణరెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. శాసనసభ ఎన్నికలలో భాగంగా కల్వకుర్తి నియోజ కవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నారాయణరెడ్డి గెలవాలని కాంగ్రెస్ శ్రేణులు , అభిమానులు గ్రామ గ్రామాన దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ , సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ , సర్పంచ్ ఇస్లావత్ కుమార్ నాయక్ , కార్డు రామ్, యెన్నం శ్రీనివాసరెడ్డి , ఎర్ర శ్రీను , పురు షోత్తమా చారి, వజ్రా లింగం,సుధీర్, శ్రీనివాస్,రాహుల్ పాల్గొన్నారు.

ఎన్నికలుకు ఏర్పాట్లు పూర్తి



వంగూరు : ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని అన్ని ఏర్పాట్లు చేశామని ఎస్సై కురుమూర్తి తెలిపారు .ఎలక్షన్ కోడ్ ను ఉల్లంగిస్తే చర్యలు తప్పవు అని అన్నారు .ఈ సందర్భంగా పోలీస్ బలగాలతో 36 బూతులకు సరుపడు సిబ్బందిని ఏర్పాటు చేశామని అన్నారు. సీఐ,ఎస్ఐ, ఏఎస్ఐ లు పర్యవేక్షణ, ఎలాంటి ఆవాంఛనీయ ఎన్నికలకు భంగం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాబట్టి గ్రామాలలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ప్రచారాలు డబ్బులు మద్యం విక్రయాలు చేసినట్టు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు . కావున జనాలు ఎలక్షన్ కోడ్ ను దృష్టిలో పెట్టుకొని వ్యవహారాలు చేయాలని ఆయన సూచించారు.

చెన్నయ్యకు ఘన సన్మానం

అచ్చంపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర డాక్టర్ అసోసియేషన్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉప అధ్యక్షునిగా డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య ఎంపిక కావడం పట్ల దళిత సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం డాక్టర్ చెన్నయ్యను కలిసి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా అచ్చంపేట డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం మాట్లాడుతూ డాక్టర్ చెన్నయ్య ఈ పదవికి అర్హులని, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న వారందరికీ ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ చైర్మన్ డాక్టర్ చైతన్య, దళిత నాయకులు బిసి మల్ల ఆనంద్ జట్టి వెంకటేష్ శ్రావణ్ కుమార్ శ్రీనివాసులు మందారి పర్వతాలు నాని వర్మ తదితరులు డాక్టర్ చెన్నయ్యను అభినందించారు.



ఓటు వేసేందుకు ధృవీకరణ పత్రం ఉండాలి

• జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)కు ప్రత్యామ్నాయంగా 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్, ఉపాధిహామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మిక శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(ఆర్జీఐ), నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్ఎఐ) కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ 12 కార్డు లో ఏ గుర్తింపు కార్డు ఉన్న ఓటు వేయవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు.





పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మూడు నియోజక వర్గాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ అధికారులు అందరూ పోలీస్ బందోబస్తు నడుమ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బుధవారం సాయంత్రం చేరుకున్నట్లు ఎన్నికల అధికారి కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర బలగాలు బందోబస్తు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలన్నింటినీ నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. శాంతి భద్రతలను పరిరక్షించడం, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసేందుకు నియోజకవర్గంలోని 24 గంటల పాటు తనిఖీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

సేవాలాల్ సేన అధ్యక్షుడి శ్రీను నాయక్‌పై దాడిని ఖండన



నవ తెలంగాణ- వెల్దండ

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభవత్ శీను నాయక్ పై దాడికి పాల్ప డిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్ నాయక్ మాట్లా డుతూ..గిరి గిరిజన సమస్యలపై నిరంతరం పోరాడుతున్న శీను నాయక్ పై గుర్తుతెలియని వ్యక్తులు చంపడానికి కారును టిప్పర్ తో ఢీ కొట్టి , ఆపై పారిపోతున్న శీనును కత్తులతో వెంబ డించి చంపడానికి ప్రయ త్నించడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. చర్యలు మరోసారి పునరా వడం కాకుండా ఉండాలంటే బాధ్యుల పై ప్రభుత్వం వెంటనే స్పందించి చేసిన వారిని కఠిన కారాగార శిక్షలు పడేలా చూడాలని ఆయన కోరారు. గిరిజన నాయకుల ఎదుగు దలను చూడలేకే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపిం చారు. బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే గిరిజన సంఘా లను ఐక్యం చేసుకొని ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో రమేశ్ నాయక్ , పంతుల , నర్సింగ్, సుదీర్, గోపాల్ , లక్ష్మణ్, జయారాం, గోవర్ధన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులు బంద్

నవ తెలంగాణ- కందనూలు

ఈనెల 30న నాగర్ కర్నూల్ జిల్లాలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని వైన్స్, బార్లు, కల్లు కంపౌండ్లను 28వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి మూసి వేస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30వ తేదీ పోలింగ్ ముగిసిన అనంతరం తిరిగి షాపులను తెరు స్తారని అన్నారు. అదేవిధంగా డిసెంబర్ మూ డోవ తేదీన కౌంటింగ్ సందర్భంగా కూడా మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం విక్ర యించినా, మద్యం నిలువ చేసినా వారిపై 1951 ప్రజా ప్రాతినిధ్యం చట్టం 135 సి ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆయన పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు.

నవతెలంగాణ

సజావుగా ఎన్నికలు నిర్వహించాలి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహిం చాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ సూచించారు. గురువారం నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధ వారం ఆలంపూర్ నియోజకవర్గంకు సంబంధించి ఆలంపూర్‌రోడ్ లోని మార్కెట్ యార్డ్‌లో, గద్వాల్ నియోజకవర్గానికి సంబంధించి గద్వాల్ టౌన్ లోని బేరెల్లి రోడ్ లో ఉన్న ప్రియ దర్శిని మహిళ డిగ్రీ కళాశాలలో పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ రితిరాజ్ అవగాహన కార్యక్రమం (బ్రీఫింగ్ సెషన్)ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ... జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నికల సిబ్బం దికి కేంద్ర, యూపీ, కర్ణాటక పోలీస్ సిబ్బందితో సమన్వ యంతో జిల్లా పోలీస్ సిబ్బంది పనిచేయా లన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సరిచూ సుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల విధుల్లో ఉండే సిబ్బంది ఏదైనా సమస్య వస్తే వెంటనే రూట్ మొబైల్ టీమ్‌కు సమచారం అందించాలని పేర్కొన్నారు. వెంటనే లోకల్ ఎస్సై సమచారం అందిస్తే క్యూఆర్టీ టీమ్‌ను పంపించడం జరుగుతుందన్నారు. ప్రతి రూట్ మొబైల్ టీమ్ తమ రూట్ లో ఎన్ని పోలింగ్ కేంద్రాలు, ఎన్ని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎన్ని గ్రా మాలు ఉన్నాయో పూర్తి అవగాహన కలిగి ఉండా లన్నారు. పోలింగ్ కేంద్రం విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బం ది ప్రతి 5గురిని ఒక్కో సారి తనిఖీ చేసి లోపలికి పంపా లని సూచించారు. ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహిం చాలని సూచించారు. చెక్ పోస్టల వద్ద విధులు నిర్వహిం చే వారు, ప్రధానంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గల గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై నిఘా పెట్టాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని , ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన ట్లయితే తక్షణమే ఉన్నతాఅధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఓటర్లకు భరోసా కలిగించే విధంగా ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎన్. రవి, డీఎస్పీ వేంకటేశ్వర్లు, సా యుధ దళ డీఎస్పీ ఇమ్మానుయేల్ , ఆలంపూర్, గద్వాల్, శాంతినగర్ సీఐ లు, ఎస్సై లు , సీఏపీఎఫ్ యూపీ, కర్ణాటక జిల్లా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

73శాతం పోస్టల్ బ్యాలెట్

- జిల్లాలో 5028 మంది వినియోగం
- కలెక్టర్ ఉదయ్ కుమార్

కందనూలు : 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఆయా నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ వినియో గంలో భాగంగా మంగళవారం వరకు నాగర్‌కర్నూల్ నియోజక వర్గంలో 14 మంది వృద్ధులు,19 మంది వికలాంగులు, అత్యవసర సేవల కు చెందిన 35 మంది, అచ్చంపేటలో 71 మంది వృద్ధులు, 51 మంది వికలా ంగులు, అత్యవసర సేవలకు చెందిన 19 మ ంది, కొల్లాపూర్ లో 26 మంది వృద్ధులు,36 మంది వికలాంగులు అత్యవసర సేవలకు చెందిన 62 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 300 మంది హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా ఆదివారం వరకు మొత్తం 271 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఎన్నికల విధుల్లో భాగంగా ఎన్నికల సిబ్బంది తమ ఓటుహక్కు వినియోగంలో భాగంగా మంగళవారం సాయంత్రం వరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గపరిధిలో 1152 మంది పోస్ట ల్ బ్యాలెట్ వినియోగి ంచుకున్నారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో 1569 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో 783 మంది ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోగా జిల్లాలోని ఎన్నికల సిబ్బంది రాష్ట్రంలోని ఇతర జిల్లా నియోజక వర్గాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఎన్నికల సిబ్బంది 1513 మంది ఉద్యోగస్తులు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియో గించు కున్నారన్నారు. మొత్తం 73శాతం మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఈ నెల 29వ తేదీ వరకు వినియోగించుకునే అవకాశం ఉందని, ఎన్నికల సిబ్బంది అందరూ ఆయా డిస్ట్రి బ్యూషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగి ంచుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.



ప్రశాంత వాతావరణంలో.. ఎన్నికలు నిర్వహించాలి : కలెక్టర్

అలంపూర్ : ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎన్నికల సిబ్బందిని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. ఈ సందర్భంగా అలం పూర్ నియోజకవర్గపు సెక్టోరియల్ అధికారులకు, పీఓ, ఏపీఓలకు రూట్‌ల వారీగా సీయూ, బీయూ, వీవీ ప్యాట్‌లు పంపిణీ చేశారు. పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం అలంపూర్ మార్కెట్ యార్డునందు పరిశీలించారు. అధికారులకు ఇచ్చిన ఎన్నికల కిట్‌ల పై ఆరా తీశారు. అనంతరం అలంపూర్ ఆర్‌ఓ చంద్రకళతో కలిసి సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనశాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్ లలో మైక్రో అబ్జర్వర్ల ను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డులోని కమీషనింగ్ హాల్లో పోస్టల్ బ్యాలెట్ ల ఓటింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కలెక్టర్ సందర్శన అనంతరం ఆర్‌ఓ డీ చంద్రకళ ఆధ్వర్యంలో 31 రూట్, సెక్టార్ల వారిగా సీయు, బీయు, వీవీప్యాట్, పోలింగ్ కిట్‌లు ఆర్టీసీ బస్సుల్లో పోలీస్ భద్రత మధ్య పంపించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఎస్ పీ రవి, అలంపూర్ ఎస్ ఐ లు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఆర్‌ఓ డీ చంద్రకళ, ఎస్ డీసీ సుబ్రమణ్యం, డీఏఓ మదన్ మోహన్ గౌడ్, ఎన్నికల డీటీ వేణుగోపాల్ రెడ్డి, అలంపూర్ తహసీల్దార్ మంజుల, డీపీఆర్‌ఓ ఏ చెన్నమ్మ, ఉండవల్లి తహసీల్దార్ వెంకట్‌రావు, మైక్రో అబ్జర్వర్ల నోడల్ ఆఫీసర్ అయ్యపు ఒడ్డి, వివిధ పీఎస్ ల ఎస్‌ఓ, పీఓ, ఏపీఓ, రిజర్వడ్ స్టాఫ్, వ్యాఖ్యాత వెంకటేశ్వర్ రావు, పోలీసులు, సీఆర్ పీఎఫ్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు.. ఈవీఎంల తరలింపు : కలెక్టర్


జోగులాంబ గద్వాలలో..

జోగులాంబ గద్వాల : గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఆయా పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు, సామాగ్రి తరలించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం గద్వాలలోని ప్రియ దర్శని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది 303 పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని 34రూట్లకు ఆయా సెక్టరియాల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లల తో తరలించినట్లు తెలిపారు. పోలింగ్ అధి కారులు వీవీ ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూ నిట్లను, పోలింగ్ సామాగ్రి చెక్ చేసుకోవాలని ఆదేశించారు. కంట్రోల్ యూనిట్ ఆన్ చేసి, అభ్య ర్థుల లిస్టు కరక్ట్ గా ఉందా.. లేదా అన్నది చెక్ చేయా లన్నారు. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియో గించు కోవాలనిసూచించారు. ఓటర్లు ఏపిక్ కార్డు అందని పక్షంలో 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తీసుకుని పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేయాలి..

డిసెంబర్ 3 న జరిగే సాధారణ ఎన్నికల లెక్కింపు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు గురువారంలోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం గోనుపాడు సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలో కౌంటింగ్ కొరకు చేస్తున్న ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ రోజు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు అమర్చాలని తెలిపారు. ఎన్నికల లెక్కింపు సమాచార నిమిత్తం మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. గురువారం లోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్, సుభాష్ నాయుడు, డీ.ఈ కిరణ్ కుమార్, డీపీఆర్ ఓ చెన్నమ్మ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అలంపూర్‌లో..


జోగులాంబ గద్వాలలో..

ఎన్నికల నిర్వహణలో పీఓల పాత్ర కీలకం : కలెక్టర్



నారాయణపేటటౌన్ : ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పీఓల పాత్ర కీలకం అని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం నారాయణపేటలోని దత్త బృందావన్ కళాశాలలో మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎం)ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్, ఎస్పీ యోగేష్ గౌతం కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 4,42,254 మంది ఓటర్లు ఉన్నారని, 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగిం చుకోవా లన్నారు. జిల్లాలో మొత్తం 554 పోలింగ్ కేంద్రాలకు గాను 2588 మంది పీఓ, ఏపీవో, పీఓ పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది కలిగి ఉన్నారన్నారు. 63 రూట్లలో మక్తల్ 35, నారాయణపేట 28, మైక్రో అబ్జర్వర్లుగా 92 మంది ,స్పేట్రోల్ అధికారులు 63 మంది ఎన్నికల విధులలో పాల్గొంటున్నట్లు తెలిపారు. అందిం చిన పోలింగ్ పరిక రాలను ,మెటీ రియల్ జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. అందించిన చెక్ లిస్టను, యూనియన్లలో ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే స్పందించి సరి చేయాలన్నారు. మాక్ పోలింగ్ కంటే ముందే ఏజెంట్‌ల ముందు నిర్వహిం చాలన్నారు. అధికా రులకు కేటాయించిన రూట్ లలో సాయు ధ పోలీస్ బందోబస్తు మధ్య ఎలక్ట్రానిక్ పోలింగ్ యంత్రాలను తరలించడం జరిగిందని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటుచ ేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని అ న్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పోలింగ్ కేంద్రాల నుంచి 100 మీటర్ల దూరంగా ఉండాలని, గుంపులుగా ఉండకుండా చూడాలని ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చూడాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించడం జరుగుతుందని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లు 12 రకాల ఐడీ ప్రూఫ్‌లలో ఏదైనా ఒక్కటి పరిశీలించి ఓటు వేయడానికి అనుమతి ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అప్రమత్తంగా ఉండాలని, సాంకేతికంగా ఎలాంటి సమస్యా తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజే యాలన్నారు. ఈ సందర్భంగా మక్తల్ రిటర్నింగ్ అధికారి మయంక్ మిత్తల్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, నారాయణపేట రిటర్నింగ్ అధికారిరాంచందర్, డీఎస్పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.